క్లుప్తంగా

అంగన్‌వాడీల సేవలు విలువ కట్టలేనివి : ఎంపీ గీత

జగ్గంపేట: అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలకు విలువ కట్టలేమని ఎంపీ వంగా గీత ప్రశంసించారు. జగ్గంపేటలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ కార్యాలయాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుతో కలిసి మంగళవారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, రాష్ట్ర వైఎస్సార్ సీపీ సేవాదళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పెద్దాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి రాజా పర్యటన

కోటనందూరు: మండలంలోని ఎస్సార్‌పేట, అల్లిపూడి గ్రామాల్లో బుధవారం మంత్రి దాడిశెట్టి రాజా పర్యటిస్తారని ఎంపీపీ లగుడు శ్రీనివాసు మంగళవారం తెలిపారు. ఉదయం 11.30 గంటలకు ఎస్సార్‌పేటలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించి, అల్లిపూడిలో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.
తొండంగి: పైడికొండలో గ్రామ సచివాలయ భవనాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా బుధవారం ప్రారంభించనున్నారని ఎంపీడీఓ పసపులేటి సతీష్ మంగళవారం తెలిపారు.

సుబ్బారెడ్డి సాగర్ ప్రాజెక్టు పరిశీలన

ప్రత్తిపాడు రూరల్: ఇ.గోకవరంలోని సుబ్బారెడ్డి ప్రాజెక్టును ఇరిగేషన్ ఏఈఈ ఇబ్రహీం వైఎస్సార్ సీపీ స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టును దానికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన గేట్లు, కాలువల పొడవునా ఉన్న కల్వర్టులను పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామిశెట్టి చినబాబు, అన్నవరం ట్రస్టు బోర్డు సభ్యుడు దోని చిట్టిబాబు, సొసైటీ చైర్మన్ గొంతిన సురేష్, మండల కోఆప్షన్ సభ్యుడు గంటా మహాలక్ష్మిరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

గోకవరం: కొత్తపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వాస్పత్రి, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వాస్పత్రి, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నిర్మాణాలను ఆయన పరిశీలించిన అనంతరం పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయన జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పాదాలమ్మతల్లి జాతర

తుని రూరల్: కొలుమేరు గ్రామదేవత పాదాలమ్మ తల్లి జాతర వైభవంగా జరిగింది. మంగళవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యూలైన్లు, భారీ ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరారు. కోలాటం, మ్యూజికల్ బ్యాండ్, జబర్దస్త్ తదితర ప్రదర్శనలు చేశారు.

ఘనంగా మావుళ్లమ్మ జాతర

రౌతులపూడి: ఎ.మల్లవరంలోని మావుళ్లమ్మతల్లి అమ్మవారు జాతర మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఏటా ఆషాఢ మాసం రెండో వారంలో వచ్చే మంగళవారం రోజున ఈ పండగను జరుపుకొంటారు. గ్రామపెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో వేడుకలు జరుగుతున్నాయి. వారం రోజుల పాటు రాత్రి వేళలో డప్పులు, గరగ నృత్యాలతో అమ్మవారి ఘటాన్ని ఊరేగిస్తారు. గ్రామంలో కోలాటం, గరగల నృత్యాలు, వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బలరామపురంలో పాదాలమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వ హించారు.

బెల్ట్ షాపుపై దాడి

ప్రత్తిపాడు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) పరిధిలోని స్పందన వచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మవరం గ్రామంలోని బెల్ట్‌షాపుపై మంగళవారం దాడి చేసి, 180 ఎంఎల్ పరిణామం మద్యం సీసాలతో గనేసు ఏసుబాబును అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్ఈబీ సీఐ పి.అశోక్ తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

గండేపల్లి: మేతకు వెళ్లిన 8 నెలల చూడు గేదె మృతి చెందిన సంఘటన మంగళవారం మల్లేపల్లిలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. గ్రామానికి చెందిన ఇనకోటి వెంకటేశ్వరరావు ఉదయం తన పశువులను పొలంలోకి మేతకు తోలుకు వెళ్లాడు. కొన్ని పశువులు ఒక చోట మేస్తుండగా చూలు గేదె మరోచోట మేస్తు పక్కనే ఉన్న మడి వైపునకు వెళుతుండగా ఖాళీ స్థలానికి వేసిన సిమెంట్ పోల్స్‌కు ఉన్న ఐరన్ ఫెంచిగ్ తీగలకు గేదె తగలడంతో మృతువాతకు గురైంది. గేదె పరిస్థితిని గమనించిన వెంకటేశ్వరరావు గేదె ముందర కాళ్లకు కట్టిన తాడును ఇప్పేందుకు ప్రయత్నించగా గేదె నుంచి తనకు విద్యుత్‌షాక్ తగిలి పడిపోయాడు. ఇంతలో అటుగా వెళుతున్న ఉప్పలపాడుకు చెందిన విద్యుత్ శాఖఅధికారి విద్యుత్ తీగలను కట్ చేయడంతో గేదె నేలపై పడి మృతి చెందింది. గేదె విలువ రూ.90 వేలు ఉంటుందని బాధితుడు వాపోయాడు. హైవే, స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోలేదని బాధితుడు పేర్కొన్నాడు. ఈ సంఘటనపై ఇనకోటి స్వామి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకం

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా
- గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు



ఎ.వి.నగరంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి దాడిశెట్టి రాజా

తొండంగి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సచివాలయం, వలంటీర్ వ్యవస్థల వలన ప్రతి గడపకూ అందుతున్నాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మంగళవారం ఎ.వి.నగరంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్ సుభిక్షమైన పాలన అందిస్తున్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నరు. ఇప్పుడు జగనన్న సురక్షతో వేరే ఏ కారణాల వల్ల అయిన పథకాలు అందని వారందరికీ న్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. ముందుగా ఇటీవల మృతి చెందిన ఎంపీపీ అంగుళూరి అరుణ్ కుమార్ మృతికి సంతాపం తెలిపారు. అనంతరం అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. స్థానికంగా రోడ్లు, దళితులకు, క్రైస్తవులకు శ్మశాన స్థలం వంటి తదితర సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మేరుగు పద్మలత, తుని ఏరియా అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్, తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొయ్యా మురళి, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, పార్టీ నాయకులు గాబు రాజు, మేరుగు ఆనందహరి, మండల యూత్ కన్వీనర్ ఆరుమిల్లి ఏసుబాబు, మండల సమన్వయ కమిటీ సభ్యుడు బెక్కం చంద్రగిరి, ఎంపీడీఓ పసపులేటి సతీష్, తహసీల్దార్ బి.సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎస్.అగ్రహారంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పర్వత



బూరుగుపూడిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

జగన్నాథపురంలో జగనన్న సురక్ష

కోటనందూరు: అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. మంగళవారం జగన్నాథపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికారులు మంజూరు చేసిన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. సొసైటీ చైర్మన్ గొర్లి రామచంద్రరావు, సర్పంచ్ లెక్కల ఉపేంద్ర, తహసీల్దార్ జగదీష్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు మేలు చేయటమే లక్ష్యం: ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

రౌతులపూడి: అన్ని వర్గాల వారికి మేలు చేసేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహి స్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ఎస్.అగ్రహారంలో ఎంపీడీఓ ఎం.గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి ముందుగా విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి పూలవేసి నివాళులర్పించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్.సాయి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, రామకుర్తి బాబ్జి, సర్పంచ్‌లు సర్పం శ్రీను, మిరియాల చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు, తహసీల్దారు బి.భీమారావు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి(శంఖవరం): కత్తిపూడి-1 సచివాలయం వద్ద ఎంపీడీఓ శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ కొల్లు సత్తిబాబు,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు గాబు కృష్ణ,ఉప సర్పంచ్ గౌతు నాగు, నాయకులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో...

ఏలేశ్వరం: జగనన్న సురక్ష కార్యక్రమం పట్టణంలోని 4వ సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కొండలరావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా ఉచితం పలు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. తహసీల్దార్ చిన్నారావు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే జ్యోతుల

కిర్లంపూడి: ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మంగళవారం బూరుగుపూడి సచివాలయం-2లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చంటిబాబు ప్రారంభించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఎంపీపీ తోట రవి, పాఠంశెట్టి కృష్ణమూర్తి, తోట గాంధీ, దోమాల గంగాధర్, జనపురెడ్డి బాబు, భూపాలపట్నం ప్రసాద్, సూది శ్రీను, ఎంపీడీఓ రాజేశ్వారావు, నాయకులు పాల్గొన్నారు.

మురారిలో..

గండేపల్లి: మండలంలోని మురారి సచివాలయం -1లో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న పలు రకాల ధ్రువీకరణ పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఎంపీపీ చలగళ్ల దొరబాబు, వైఎస్ ఎంపీపీ కుంచే రాజా, సచివాలయాల మండల కన్వీనర్ తాళ్లూరి మధు, ఏఎంసీ జనపరెడ్డి బాబు, జగ్గంపేట, కిర్లంపూడి ఎంపీపీలు అత్తులూరి నాగబాబు, తోట రవి, మురారి సర్పంచ్ కుక్కల ఆనంద్‌బాబు, ఉప సర్పంచ్ జాస్తి వసంత్, గండేపల్లి ఎంపీటీసీ మద్దిపట్ల రామకృష్ణ, బొర్రంపాలెం సర్పంచ్ పోకల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

చినశంకర్లపూడిలో

ప్రత్తిపాడు: చినశంకర్లపూడి గ్రామంలో తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏపూరి రామారావు పాల్గొని లబ్ధిదారులకు పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీటీసీ పిల్లా కొండలరావు (చిన్న), ఉపసర్పంచ్ పిల్లా లోవబాబు, పంచాయితీ కార్యదర్శి ఎ.సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



చినశంకర్లపూడిలో కౌలు రైతు కార్డు అందజేస్తున్న సర్పంచ్ రామారావు, తహసీల్దార్ గోపాలకృష్ణ



జగన్నాథపురంలో లబ్ధిదారుడికి ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎంపీపీ శ్రీనివాసు



ఏలేశ్వరంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్ చిన్నారావు

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

గోకవరం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు, సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కామరాజుపేట-1, కామరాజుపేట-2 పరిధిలోని జగన్నాథపురం గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కామరాజుపేట-1 సచివాలయ పరిధిలో మంజూరైన 1130, జగన్నాథపురంలో 800 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, సర్పంచ్ అడపా వెంకట్రావు, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో తాగునీటి ఇక్కట్లు

మరమ్మతులకు గురైన పంపుసెట్టు



వి.కొత్తూరులో కస్తూర్బా గాంధీ విద్యాలయం

తుని రూరల్: వి.కొత్తూరు కోళ్ల పారం వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థినులు వారం రోజులుగా తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. విద్యాలయానికి దూరంగా చెరువులో ఉన్న బోరుబావి పంపుసెట్టు మరమ్మతులకు గురవడంతో ఈ పరిస్థితి నెలకొంది. విద్యాలయంలో ప్రస్తుతం 226 మంది విద్యార్థినులు ఉండగా ఈ నెలాఖరుకి ఆ సంఖ్య 280కి చేరనుంది. బయట నుంచి ట్యాంకర్ ద్వారా తీసుకు వస్తున్న నీటి నిల్వలు అవసరాలకు సరిపోవడంలేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్నానాలకు, కాలకృత్యాలకు తీర్చుకునేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. దీనిపై ప్రిన్సిపాల్ అమృతవాణిని వివరణ కోరగా మరమ్మతులకు గురైన పంపుసెట్టును మెకానికర్‌తో బాగు చేయించామన్నారు. అది పూర్తిస్థాయిలో పని చేయడంలేదని, విద్యార్థినుల అవసరాలు తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా నీటి నిల్వ సామర్థ్యం పెంచాల్సి ఉందన్నారు. అందుకు 20వేల లీటర్ల నీటి నిల్వ ట్యాంకు నిర్మించాల్సి ఉందన్నారు. ఉన్నత అధికారులకు తెలియజేస్తామని వివరించారు.

ఓటర్ల నమోదుపై అధికారులతో సమీక్ష



కత్తిపూడిలో అధికారులతో మాట్లాడుతున్న ఓటర్లు జాబితా పర్యవేక్షకులు సుబ్బలక్ష్మి

రౌతులపూడి(శంఖవరం): పద్దెనిమిదేళ్లు నిండిన వారందరినీ ఓటరులు నమోదు చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్యేకాధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ, నియోజవర్గ ఓటర్లు జాబితా పర్యవేక్షకులు ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి అన్నారు. మంగళవారం శంఖవరం మండలం కత్తిపూడిలో బూత్‌లెవల్ అధికారులతో ఆమె సమీక్షించారు. తహసీల్దారు కె.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామాల్లో పోలింగ్‌బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు జాబితాను పరిశీలించాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌స్థాయి అధికారి వద్ద ఫారం 6, 7, 8 నమూనాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఓటరు నమోదుకు పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వలస వెళ్లినవారు, చనిపోయిన ఓటర్లు తొలగింపులో ఎన్నికల సంఘం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆమె ఆదేశించారు.

వంగవీటి రంగా, ఎస్వీ రంగారావు ఆదర్శనీయులు



గోకవరంలో రంగా, ఎస్వీ రంగారావు విగ్రహాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంటిబాబు, జక్కంపూడి గణేష్



రాచపల్లిలో వంగవీటి రంగా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, యువనేత జక్కంపూడి గణేష్

గోకవరం: వంగవీటి మోహన్‌రంగ, ఎస్వీ రంగారావులు ఆదర్శనీయులని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, వైఎస్సార్ సీపీ యువనేత జక్కంపూడి గణేష్ అన్నారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారి చెంత కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్‌రంగా, ఎస్వీ రంగారావు విగ్రహాలను మంగళవారం వారు ఆవిష్కరించారు. అంతకు ముందు కాపు యువజన సంఘం సభ్యులు గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాటంశెట్టి సూర్యచంద్ర, వివిధ పార్టీలు, వర్గాలకు చెందిన నాయకులు దాసరి తమ్మన్నదొర, గాజింగం సత్తిబాబు, దాసరి చినబాబు, జనపరెడ్డి బాబు, దాసరి రమేష్, సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్, గుల్లా ఏడుకొండలు, దాసరి సతీష్‌బాబు, పాటి రాంబాబు, కర్రి సూరారెడ్డి, నరాలశెట్టి సర్వయ్య, అధిక సంఖ్యలో కాపు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు రూరల్: రాచపల్లిలో వంగవీటి మోహన రంగా జయంతిని రాధారంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాధారంగా మిత్ర మండలి నియోజకవర్గ అధ్యక్షుడు పోటి నాని, రాచపల్లి, ఒమ్మంగి గ్రామాలకు కాపు యువత పాల్గొన్నారు.

ఏలేశ్వరం: కాపు నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా జయంతిని పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలగాకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైఆర్‌పీ కార్యాలయం వద్ద వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా కాపులను అండగా నిలిచారన్నారు. రంగా ఆశయాలను కాపు యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాపు నాయకులు ఉద్దగిరి సోమరాజు, గోపు శ్రీనివాసరావు, గోళ్ల నాగేశ్వరరావు, కటకం కిరిటీ, సఖిరెడ్డి వంశీ, కరణం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట: స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా జయంతి వేడుకలు జగ్గంపేటలో మంగళవారం గ్రామ ఉపసర్పంచి బండారు రాజా ఆధ్వర్యంలో జరిగాయి. స్థానిక రావులమ్మతల్లి గుడి వద్ద నుంచి యువకులు బైకు ర్యాలీ నిర్వహించారు. పలువురు కాపునేతలు,యువకులు పాల్గొన్నారు.

'అల్లూరి' చిరస్మరణీయుడు

- మంత్రి దాడిశెట్టి రాజా
- అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు



తునిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాలు

తుని రూరల్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయ సాధన నేటి తరానికి ఆదర్శమని మరు రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఘన నివాళులు అర్పించారు. మంగళవారం వి.కొత్తూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దాడిశెట్టి రాజా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి.రవికుమార్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు. ఎంపీపీ బొప్పన రాము, జెడ్పీటీసీ సభ్యురాలు పోతల సూర్యమణి, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతల రమణ, వి.కొత్తూరు, రాజుపేట సర్పంచ్‌లు దుంగల రోజామణి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: విప్లవ వీరుడు, స్వతంత్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగం తెలుగు జాతి ప్రజలు మరువలేదని గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం నిర్వహించారు. గుమ్మరేగుల సెంటర్‌లోని స్థానిక హెచ్‌పీ బంకు వద్ద ఉన్న సీతారామరాజు విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పిచారు.

శంఖవరం: శంఖవరంలో అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. స్థానిక వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయం వద్ద ఉన్న సీతారామరాజు విగ్రహానికి యువకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఏలేశ్వరం: బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పట్టణంలో బుధవారం నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్)వినోద్‌మిశ్రా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కొశిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో స్థానిక వినోద్‌మిశ్రానగర్‌లో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీశ్రేణులు పాల్గొన్నారు. భద్రవరంలో సీపీఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో అల్లూరి జయంతిని నిర్వహించారు.

కోటనందూరు: అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ నేటి యువతరానికి ఆదర్శప్రాయమని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాల మధ్య ఉన్న అల్లూరి విగ్రహానికి ఆయన అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

తుని: విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని తునిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ రాజా ఉన్నత పాఠశాలలో అల్లూరి విగ్రహానికి క్షత్రియ పరిషత్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత విద్యార్థి ఫెడరేషన్, డీవైఎఫ్ఐ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. రాజా ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీగా బయలుదేరి గొల్ల అప్పారావుసెంటర్ చేరుకుని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు, కలిదిండి సత్యనారాయణరాజు హాజరయ్యారు.

కిర్లంపూడి: మండలంలోని అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. బూరుగుపూడిలో ఏపీ ఆర్‌సీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరంజనేయులు, కిర్లంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ నాయకులు, కాలేజ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎస్ఎస్ రామ్‌కుమార్ అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జగ్గంపేట: మండలంలో పలు సంఘాల ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించాయి. మల్లిసాలలో అల్లూరి విగ్రహానికి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎంపీపీ అత్తులూరి నాగబాబు, స్థానిక నేతలు పాల్గొన్నారు. మర్రిపాక, గోవిందపురంలలో అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రత్తిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన అల్లూరి జయంతి వేడుకలో అల్లూరి చిత్రపటానికి తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (ఐలాజ్) ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఐలాజ్ రాష్ట్ర అడ్‌హక్ కమిటీ కన్వీనర్ బుగత శివ ప్రత్తిపాడు అల్లూరి జంక్షన్‌లోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు.



వి.కొత్తూరు హైస్కూల్‌లో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా, నాయకులు



భద్రవరంలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం శ్రేణులు

సారాకు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దు



ఉలిగోగులలో సారా బట్టీలపై దాడులు నిర్వహిస్తున్న పోలీసు, ఎస్ఈబీ అధికారులు

ప్రత్తిపాడు రూరల్: సారాకి బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్ఈబీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అజయ్‌కుమార్ సింగ్, ప్రత్తిపాడు సీఐ కె.కిషోర్‌బాబు అన్నారు. బురదకోట గ్రామ పంచాయతీ ఉలిగోగుల గ్రామంలో సారా తయారీ కేంద్రాలపై ఎస్ఈబీ, పోలీసు అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అనంతరం గ్రామంలో వారధి కార్యక్రమాన్ని నిర్వహించి సారా వల్ల కలుగు దుష్ప్రభావాలను ప్రజలు వివరించారు. సారా రహిత గ్రామాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న వారు తెలిపారు. సారా క్రయవిక్రయాలు, రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోంటామన్నారు. స్థానిక ఎస్సై పి.పవన్‌కుమార్, ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ ఎస్సై విజయకుమార్, ఎస్ఈబీ సీఐ పి.అశోక్, ఎస్సై బి.శ్రీనివాసరావు, పోలీసు, ఎస్ఈబీ ఇబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్
- కత్తిపూడిలో గడప గడపకూ



యాదవపేటలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత

రౌతులపూడి(శంఖవరం): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కత్తిపూడి-1 సచివాలయం పరిధిలోని యాదవపేటలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వ పథకాలు అందుతుందీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అందాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు ఆశీర్వదించాలన్నారు. సర్పంచ్ కొల్లు సత్తిబాబు, ఉప సర్పంచ్ గౌతు నాగు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు గాబు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు

గండేపల్లి: స్థానిక హైస్కూల్ విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొత్త చిన వీరభద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 90వ జయంతి సందర్భంగా సుమారు 400 మందికి విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఉమ్మడి జిల్లా సంఘం వాలంటీర్ కమిటీ సభ్యులు బూర్లు సాయి, మండల ఉపాధ్యక్షుడు మండవిల్లి సుబ్బారావు, కార్యదర్శి కోటేశ్వరరావు, సంఘ సభ్యులు మామిడి వెంకటరత్నం, బాబ్జి, నానాజీ, సూరిబాబు పాల్గొన్నారు.

జగ్గంపేట: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి ఎంపీపీ అత్తులూరి నాగబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు.